RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 244


బుధవారం
ఆగస్టు 27, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00



వేద న్యూస్ తెలుగు దినపత్రిక పాఠకులకు,ప్రకటన కర్తలకు,శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు

-వేద న్యూస్ టీమ్




## దేశానికే ఆదర్శంగా తెలంగాణను
# తీర్చిదిద్దుతాం..!

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, రూ.33కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సొసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని, మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో దేశంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తెలిపారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలిచిందని అన్నారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని, అన్ని రకాల పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.

వస్త్ర పరిశ్రమలు ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ (ఐ.ఐ.ఐహెచ్.టి) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారు చేయాలని 450 రూపాయలు ఒక్క చీర పై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అనంతరం సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని మిగతా 3వ పేజీలో..

## భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి



### – కలెక్టర్ స్నేహ శబరీష్

**వేద న్యూస్, శాయంపేట:**

మండలంలోని వివిధ గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా భూభారతి దరఖాస్తులు ఎన్ని వచ్చాయని, అందులో ఎన్నిటిని ఆమోదించారని, ఎన్ని దరఖాస్తులు తిరస్కరణ అయ్యాయని తహసీల్దార్, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఏ ఏ కారణాల చేత తిరస్కరణ అయ్యాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తిరస్కరణ అయిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులపై విచారణ చేయాలని, ఏయే ఆధారాలతో భూమిపై ఉన్నారనే వివరాలను విచారించాలన్నారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలని, ప్రతిరోజు పురోగతి ఉండాలన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం

### – ఏసిపి ప్రశాంత్ రెడ్డి



**వేద న్యూస్, కాజీపేట :**

మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం అవుతుందని, వాటికి దూరంగా ఉండాలని కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 64వ డివిజన్ టేకులగూడెం శివారులో గల తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కాలేజ్ లో మడికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, ఆంటీ డ్రగ్స్ గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని ఏసిపీ ప్రశాంత్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు, పోలీస్ సిబ్బంది, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. వేలు, అధ్యాపకులు మహేందర్ రెడ్డి, సృజన్, ఎండి అహ్మద్, సుమారు 400 మంది విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**




జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని వేములపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ హేమలత కోరారు. 59 సంవత్సరాల మధ్యన కుటుంబ పెద్ద మరణించి ఉన్న కుటుంబాలు ఈ పథకానికి అర్హులని తెలిపారు. బాధిత కుటుంబానికి 20వేల రూపాయల లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి మరణ ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ తప్పనిసరిగా జత చేసి తహసిల్దార్ కార్యాలయంలో అందించాలని స్పష్టం చేశారు. గతంలో ఆపద్బాంధ పథకం కింద ప్రయోజనం పొంది ఉంటే దరఖాస్తు చేసుకోవద్దని తేల్చి చెప్పారు.

## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

### – కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వేద న్యూస్, వేములవాడ:**



అగ్రహారం అంజన్న ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు రానున్న అక్టోబర్ లోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం వద్ద రూ.31 లక్షలతో ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ ఇటీవల మొదలు పెట్టగా, కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ పంచాయతీ రాజ్ శాఖ డీఈ విష్ణువర్ధన్, అగ్రహారం అంజన్న ఆలయ ఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు

### – నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్

**వేద న్యూస్ డెస్క్:**




తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం తన కసరత్తును రాష్ట్ర ఎన్నికల సంఘం ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. అయితే ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేస్తారని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు మిగతా 3వ పేజీలో..

# కాంగ్రెస్ నాయకులు నిరసన

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీజేపీ నాయకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఫోటోను తగలబెట్టినందుకు నిరసనగా మంగళవారం హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేస్తుండగా ఇల్లంతకుంట పోలీసు అడ్డుకున్నారు. ఈ నిరసనలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మానకొండూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలపోచయ్య, మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమాల్, రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్, ఫిశరీస్ చైర్మన్ జెట్టి మల్లేశం, మాజీ ఎంపీటీసీ సభ్యులు కరుణాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుక అనిల్, కాసుపాక రమేష్, జిల్లా ఎస్ సి సెల్ ఉపధ్యక్షులు నగేష్, ముజాఫర్, ఆంజనేయులు, కళ్యాణి,పాల్గొన్నారు.

# రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

**వేద న్యూస్,శాయంపేట:**

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా వరంగల్ శాస్త్రవేత్తలు పత్తి, వరి,మొక్కజొన్నపంటలను పరిశీలించారు. ఇందులో ప్రధానంగా పత్తి పంటలో టొబాకో స్ట్రీక్ వైరస్ లేదా తలమాడు తెగులుకు సంబంధించిన కారకాలు తామర పురుగులు , పేను బంక గమనించారు. వీటి ద్వారా తెగులు వ్యాప్తి జరుగుతుంది అన్నారు.అందువలన రైతులు వీటి నివారణకు గాను ఇమిడా క్లోపరిడ్ ఐదు మిల్లీలీటర్లు లేదా తయామితాక్స మ్ 0.2 మిల్లీలీటర్లు లేదా పిప్రోనిల్ రెండు మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అన్నారు.అలాగే కంది పంటలో గొడ్డు మోతు తెగులు అక్కడక్కడ గమనించారు.దీని నివారణకు గాను నీటిలో కరిగే గంధకము మూడు గ్రాములు ఒక్క లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు. రైతులు తప్పనిసరిగా చీడపీడను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ తగిన యాజమాన్య పద్ధతులను పాటించినట్లయితే చీడపీడల భారి నుండి పంటలను కాపాడుకోవచ్చు అని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ రాములు, డాక్టర్ గోనియా నాయక్, డాక్టర్ పద్మజ, డాక్టర్ మధు , పరకాల ఏడిఏ ఎస్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి గంగా జమున ,వ్యవసాయ విస్తరణ అధికారి అర్చన పాల్గొన్నారు, అధికారులు రైతులకు తగు సూచనలు చేశారు.



# మట్టి వినాయకుల పంపిణీ

**వేద న్యూస్, కాజీపేట :**



పర్యావరణ హితం దృష్ట్యా దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మౌనిక టూర్స్ ట్రావెల్స్ ప్రొప్రైటర్ యుగేందర్ సహకారంతో మట్టి వినాయకులను స్థానిక 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ పంపిణీ ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రణయ్ మార్గ్ సుబేదారిలో 800 మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అనంతరం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ రసాయనాలతో చేసిన వినాయకుడి విగ్రహాలు నీటి కాలుష్యానికి కారణం అవుతాయి అని, పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయకులను పూజించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో 60వ డివిజన్ బిజెపి అధ్యక్షులు సతీష్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు యాదగిరి, జిల్లా ఓబీసీ సెల్ అధికార ప్రతినిధి అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, బిజెపి నాయకులు రామరాజు, నరేష్, శివ, రాజేష్, శ్రీకాంత్, అరవింద్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రమేష్, ట్రావెల్స్ అసోసియేషన్ మెంబర్స్ రమణ రెడ్డి, వంశీ, తిరుపతి, జెలెందర్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం కోసం మట్టి వినాయకులు

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం :**




ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ మెట్‌పల్లి వారి అధ్వర్యంలో వంద మట్టి వినాయకుని ప్రతిమలను విద్యార్థులకు అందజేశారు. చిట్టి చేతులతో మట్టి గణపతులు, రసాయనాలు పూసిన ఏకదంతుని ప్రతిమలు తయారు చేయకుండా పర్యావరణ హితం కోరుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడి పుడమిని రక్షించుకునే బాధ్యతను అందరు తీసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు కోరారు. అనంతరం వర్షకొండ మహిళ మండల వీవోఎస్‌లు యంపిపిఎస్ వర్షకొండ పాఠశాలలో విద్యార్థులకు పది వేల రూపాయల విలువ గల వంద స్టీల్ ప్లేట్లను మధ్యాహ్న భోజన సమయంలో భోజనం చేయడానికి విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల తహసీల్దార్ వర ప్రసాద్, మాజీ ఎంపిటీసీ పొనకంటి చిన్న వెంకట్, మాజీ ప్రెసిడెంట్ ఇల్లేందుల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మర్రీ భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ్ భాస్కర్, ప్రహ్లాద లక్ష్మి, ఎస్‌కె అప్సర, ఎస్‌కె రుక్సానా, వర్షకొండ మహిళ మండల సీసీ రాజశ్రీ, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని లేఖలు

**వేద న్యూస్,శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలో టి యు ఎఫ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ శాయంపేట టౌన్ అధ్యక్షుడు రంగు మహేందర్ అధ్యక్షతన ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొడి శెట్టి గణేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు గిద్దెమారి సురేష్ ,జిల్లా యూత్ అధ్యక్షులు కొమ్ముల శివ ముఖ్య అతిథులుగా హాజరు అయినారు. దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి పోస్ట్ కార్డుల ద్వారా 2023 కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అమలుపరిచిన అంశాలు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం, 25 వేల గౌరవ వేతనం, ఉచిత బస్సు ట్రైన్ సౌకర్యం అమలు చేయాలని పోస్ట్ కార్డుల ద్వారా రాహుల్ గాంధీ కి లేఖలు పోస్ట్ చేశారు .ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరిచి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని లేని పక్షం లో ఉద్యమకారుల చేతిలో ఘోరా పరాభావం తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఎండి రఫీ, వనం దేవరాజు ,సామల బిక్షపతి ,మారేపల్లి సదానందం ,బాసాని నవీన్ ,తుమ్మ ప్రభాకర్ ,కానుగుల నాగరాజు ,ఎండి రాజు మహ్మద్ ,చిందం ప్రభాకర్, కొడపాక బాబు ,జోగి రెడ్డి, శంకర్ రెడ్డి ,కోలా ఆనందం తదితరులు పాల్గొన్నారు.



## జనహిత పాదయాత్రలో
# కార్పొరేటర్ విజయశ్రీ రజాలి



**వేద న్యూస్, కాజీపేట :**

టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న జనహిత పాదయాత్రలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ తో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి పాదయాత్రలో పాల్గొన్నారు. కార్పొరేటర్ తో కాంగ్రెస్ నాయకులు 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్ హుస్సేన్, ఇప్ప శ్రీకాంత్, తమ్మిడి మధు, క్రాంతి, భరత్ రాజ్, నదునూరి కుమార్ స్వామి, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి మమ్మద్ బిలాల్, సయ్యద్ ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటి కాల్వ నిర్మాణం

**వేద న్యూస్, శేరిలింగంపల్లి :**

మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు 1 కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణం పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు ఇంజనీరింగ్ విభాగం మరియు జలమండలి అధికారుల తో కలిసి పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 1.50 ఒక కోటి యాభై లక్షల రూపాయల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినది అని, ఇంజనీరింగ్ విభాగం మరియు జలమండలి అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని , వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. త్వరలోనే వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు. వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని , చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరునని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జి ఏం శ్రీనివాస్ రెడ్డి, డీజీఏం శరత్ రెడ్డి మేనేజర్ సునీత ,ఇంజనీరింగ్ విభాగము అధికారులు ఏ ఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ , ఎలక్ట్రికల్ ఏ ఈ రవిచంద్ర మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ వైర్లకు సమీపంలో
# మండపాలు నిర్మించొద్దు

**వేద న్యూస్, కమలాపూర్ :**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల వ్యాప్తంగా వినాయక చవితి పండుగ సందర్భంగా గణపతి ప్రతిమలను ఏర్పాటు చేసే నిర్వాహకులు మండపం నిర్మాణాలను విద్యుత్ వైర్లకు సమీపంలో నిర్మించకూడదని దానివల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుందని కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. గణపతి మండపం నిర్మించేటప్పుడు విద్యుత్ కి సంబంధించిన పనులను నిర్వాహకులు తమ సొంతంగా నిర్వహించకూడదని నిపుణులతో మాత్రమే విద్యుత్ పనులను చేయించుకోవాలని, మండప నిర్మాణం, ప్రతిమలను తరలించే సమయంలో చిన్నారులను ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆ ప్రక్రియలో భాగస్వాములను చేయకూడదని, ప్రతిమలను తరలించే సమయంలో అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లను కర్రలతో తొలగించడం లాంటి ప్రమాదకరమైన పనులను చేయవద్దని, విద్యుత్ కి సంబంధించిన పరికరాలు, సామాగ్రి, సౌండ్ సిస్టం లాంటివి ఏవైనా చిన్నపిల్లలకు అందే అంత ఎత్తులో ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గణపతి మండపం నిర్వాహకులకు కమలాపూర్ ఇన్స్పెక్టర్ సూచించారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం..!

అన్నారు. ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులను బాగు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.విద్య పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. 6 నుంచి ఇంటర్ వరకు సంక్షేమ గృహాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ధార్మిక కార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు.

వస్త్ర పరిశ్రమలో 352 కోట్ల రూపాయల బకాయిలను రేవంత్ సర్కార్ చెల్లించిందని అన్నారు.చేనేత కార్మికులకు పని కల్పించాలనే లక్ష్యంతో 270 కోట్ల రూపాయల విలువ గల బట్ట ఉత్పత్తి ఆర్డర్లను ప్రభుత్వం అందించిందని వెల్లడించారు.కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు కేటాయించామని అన్నారు.

వేములవాడ లో 50 కోట్ల రూపాయల ఖర్చు చేసి నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. నేతన్న పొదుపు, నేతన్న బీమా, నేతన్నలకు లక్ష రూపాయల రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఆర్డర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కార్డులకు బియ్యం



**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

సెప్టెంబర్ మాసంలో కొత్త కార్డులకు ప్రభుత్వం బియ్యం పంపిణీకి నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేష్ తెలిపారు. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న 997 రేషన్ షాపులలో గోదాం పాయింట్లు నుండి రేషన్ షాపులకు తరలింపు ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. ఐ ఎం జి పాయింట్లు నుండి రేషన్ షాప్ లకు బియ్యాన్ని తరలింపు ప్రక్రియలో అవకతవకలు జరగకుండా చూడాలని సంబంధించిన అధికారులకు ఆదేశించారు.పాత కార్డులకు కొత్త కార్డులకు 5,29,182 కార్డులకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున బియ్యాన్ని అందిస్తున్నామని వివరించారు. అర్హులైన వారు కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. డీలర్లు లబ్ధిదారులకు సకాలంలో అందుబాటులో ఉండి పంపిణీ చేయాలని సూచించారు.



# మట్టి గణపతులనే పూజిద్దాం

## – కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వేద న్యూస్,వరంగల్:**

ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెండు వేల మట్టి వినాయక విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, నీటి కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, వివిధ రసాయనాలతో కూడిన రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, నిమజ్జనం తర్వాత ఎక్కువ కాలం నీటిలో కరగకుండా ఉండటం వలన నీటి కాలుష్యంతో జలచరాలకు హాని కలుగుతుందని తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఏవో విశ్వ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులకు అసోసియేట్ ప్రొఫెసర్ పదోన్నతి



**వేద న్యూస్, హైదరాబాద్ :**

గవర్నమెంట్ సిటీ కాలేజ్ అధ్యాపకులకు ఆరుగురికి అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందారు. ఇటీవల కళాశాల విద్యాశాఖ దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. బోధన, బోధనేతర కార్యక్రమాల నిర్వహణ, పరిశోధనలో చేసిన కృషికి గాను ఈ పదోన్నతులు లభించాయి. ఈ సందర్భంలో కాలేజీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిసిటీఏ సంఘం నూతనంగా పదోన్నతి పొందిన అధ్యాపకులను సన్మానించింది. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ విప్లవ దత్ శుక్లా మాట్లాడుతూ పదోన్నతి పొందిన అధ్యాపకులు బోధనలో విశిష్టతను కనబరచడమే కాకుండా, పరిశోధన పత్రాలు ప్రచురించారని, సామాజిక సేవకు సంబంధించిన కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. పాఠ్యప్రణాళికల రూపకల్పనలో కీలక భూమిక పోషించారని, ప్రతి ఉద్యోగి జీవితంలో పదోన్నతి వారు చేసిన కృషికి గుర్తింపును ఇస్తూనే, విద్యార్థుల అభ్యున్నతికి వారు చేయవలసిన కృషిని, బాధ్యతను గుర్తి చేస్తుందని అభిప్రాయపడ్డారు. గవర్నమెంట్ సిటీ కాలేజిలో పదోన్నతి తీసుకోవటం సంతోషాన్నిచ్చిందని, బాధ్యతను కూడా పెంచిందని అన్నారు అధ్యాపకులు డా.కె.భాస్కర్, డా.ఆనంద్, డా.చిత్తరంజన్, డా.వి.శ్రీదేవి, డా.డి.నాగరాజు, డా.టి.రాగసుధ. పదోన్నతి పొందిన అధ్యాపకులను అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించింది. ఈ సమావేశంలో జిసిటీఏ బాధ్యులు డా.తిరుపతి, డా.మల్లికార్జున్, డా.కృష్ణవేణి, డా.ఆది రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి సోదరునికి నివాళులు అర్పించిన నాయకులు



**వేద న్యూస్, చొప్పదండి :**

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించగా చొప్పదండి మండల కాంగ్రెస్ నాయకులు వారి నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్, మునిగాల చందు, గుర్రం రమేష్, మచ్చ రమేష్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, పెద్ది శ్రీనివాస్, గడమల్ల గంగారాం, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మట్టి వినాయకుల పంపిణీ



**వేద న్యూస్, చొప్పదండి :**

లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు వినాయక చవితి పండుగ సందర్భంగా 150 మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జోన్ చైర్మన్ చింతల రవి మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ ను వాడటం తగ్గించాలి. మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలను వాడకూడదు అని తెలిపారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు చొప్పదండి లయన్స్ క్లబ్ పర్యావరణ పరిరక్షణ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు ప్లాస్టిక్ నివారణ కై కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి సెక్రటరీ సిరిపురం రాజు, కోశాధికారి పిట్టల వెంకటేష్, కాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, పెద్ది లక్ష్మికాంతం, రీజియన్ సెక్రటరీ మహేశుని మల్లేశం సభ్యులు, నలుమాచు సుధాకర్, దూస రాము, కొల్లూరి ఆంజనేయులు, బొల్లం సాంబమూర్తి, బొల్లం జగదీష్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు




ఆదేశించింది. గడువు ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. 2024, జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దీంతో ఏడాదిన్నరగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువరించింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్.. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందింది. అనంతరం కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో ఈ బిల్లును అమోదించాలంటూ తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా ఆందోళనలు చేపట్టిన విషయం విదితమే. ఇంకోవైపు ఈ బిల్లు ఆమోదం కోసం అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీతోపాటు బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై ఒకటి విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నాయి.



# అసలు రేవంత్ రెడ్డిపై ప్రశాంత్ కిశోర్ తీవ్ర ఆగ్రహం



**వేద న్యూస్ డెస్క్:**

మాజీ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ రాజకీయాల్లో రేవంత్ జోక్యం చేసుకోవడాన్ని తప్పుబట్టారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. “అసలు రేవంత్ రెడ్డి ఎవరు? బీహార్‌లో ఆయనకు ఏం పని?” అని ప్రశ్నించారు. బీహార్‌తో రేవంత్ రెడ్డికి ఉన్న సంబంధం ఏమిటని, ఆయన స్థాయి ఏమిటని ప్రశాంత్ కిశోర్ నిలదీశారు. ఒకవైపు బీహార్ ప్రజలను అవమానించేలా మాట్లాడి, మరోవైపు అదే బీహార్‌కు ఓట్లు అడగడానికి ఎలా వస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వైఖరిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీహార్‌ను అవమానించే నాయకులను కాంగ్రెస్ కలిగి ఉందని, ఇది రాహుల్ గాంధీ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యే సత్యం చేతుల మీదుగా మట్టి వినాయకుల పంపిణీ




**వేద న్యూస్, చొప్పదండి :**

మండలంలోని కాట్నపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ గన్ను రాజు ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొని మట్టి గణపతులను గ్రామస్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ఉపయోగించడం మంచి పరిణామమని, రాబోవు కాలంలో నియోజకవర్గంలో అన్ని చోట్ల వినాయక చవితికి మట్టి విగ్రహాలను ఉపయోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

బుధవారం ఆగస్టు 27, 2025

# ఉనికి కోసమే పెద్ది ఆరాటం..!

**వేద న్యూస్, నెక్కొండ :**

బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యూరియాపై చేసిన ధర్నా తన ఉనికిని కాపాడుకోవడానికి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్ నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నెక్కొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిలబడి ఒక రైతు చనిపోతే అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సినిమా టాకీస్ లో క్యూ లైన్ లో నిలబడి చనిపోతే సినిమా వాళ్లు బాధ్యులు అవుతారా అని రైతులను హేళన చేసి మాట్లాడిన బిఆర్ఎస్ మంత్రి అట్టి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మర్చిపోయిన రైతులు మాత్రం మర్చిపోలేదన్నారు.బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నర్సంపేట నియోజకవర్గంలో తన ఉనికిని కోల్పోతున్నమని గ్రహించి ధర్నాలు చేస్తుందన్నారు రైతుల గురించి మాట్లాడడం తన ఉనికిని కాపాడుకోవడానికి అని రైతులు అందరికీ తెలిసిన విషయమే అన్నారు. యూరియా కొరత దేశమంతటా బిజెపి మరియు ఇతర రాష్ట్రాల్లో కూడా కొరత ఉన్న విషయం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తెలవకపోవడం సిగ్గుచేటు అన్నారు. యూరియా కేంద్ర ప్రభుత్వమే అన్ని రాష్ట్రాలకు అందించాలన్నారు అది కూడా తెలియకపోవడం విచారకరమన్నారు. అభివృద్ధిపై ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మీద ఆరోపణలు చేయడం సిగ్గుచేటు



అన్నారు. ఎందుకంటే మీకు వచ్చిన సిడిఎఫ్ నిధులను కూడా ఖర్చు చేయని దద్దమ్మ సుదర్శన్ రెడ్డి చంద్రుగొండ నుండి బంజరు పెల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించి పూర్తి చేసింది కనిపించడం లేదా అన్నారు. పత్తిపాక నుండి సాయిడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించారన్నారు. గత పది సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వని మీరు ఈరోజు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు కడుతుంటే జీర్ని%శీ%చుకోలేక డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించడం సిగ్గుచేటు అన్నారు. పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం ది అని అన్నారు. మీరు ఇలానే మాట్లాడితే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మిమ్మల్ని ప్రజలే ఉరికిస్తారని తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను ప్రకాష్, మండల కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెర బోయిన రమేష్, నెక్కొండ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, లైసెట్టి వినయ్, నెక్కొండ తండా కాంగ్రెస్ నాయకులు భానోత్ శ్రీకాంత్, చాగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఐదురోజులు వానలే



**వేద న్యూస్ డెస్క్:**

తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఒడిశా తీరాన్ని ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వెల్లడించింది. తుఫాను ప్రసరణ సముద్రమట్టానికి సగటున 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి వైపునకు వంగి ఉందని.. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి రాబోయే రెండురోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో మంగళవారం భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. కొత్తగూడెం, హన్మకొండ, జనగాం, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నల్గొండ, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, భువనగిరి, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం కొత్తగూడెం, భూపాలపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని అంచనా వేసింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్, భువనగిరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, కామారెడ్డి, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది.



### లోక నాదం జ్ఞాపకార్థం

## మట్టి గణపతులు పంపిణీ




**వేద న్యూస్, హన్మకొండ:**

గ్రేటర్ వరంగల్ 31డివిజన్ న్యూ శ్యాంపేట్ లో లోక నాదం జ్ఞాపకార్థం వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజల్లో చైతన్య%శీ% కలగాలని ఈ యొక్క కార్య క్రమం నిర్వహిస్తున్నాం అని గుజ్జేటి లోకనాథం కుమారులు రాజు,నాగరాజు,త్యాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నేతలు కుసుమ శ్యామ్,మురళి,సదానందం, జానకిరామ్,దశరథం ,కడవేరు శ్రీను మొదలగు వారు పాల్గొన్నారు.

### దేశవ్యాప్తంగా న్యాయావాదులపై

## పెరిగిపోతున్న దాడులు

– దాడులను సహించేది లేదు – న్యాయవాదుల నిరసన.. విధుల బహిష్కరణ

**వేద న్యూస్ డెస్క్:**




రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా న్యాయా వాదులపై దాడులు రోజురో జుకు పెరిగిపోతున్నాయని, అటువంటి దాడుల జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని మహబూబ్నగర్ ్యయవాద సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు కోరారు. కూకట్‌పల్లి న్యాయవాద సంఘంలోని ఓ న్యాయవాది విధులను అడ్డుకొని, అతనిపై విచక్షణారహితంగా దాడి చేసిన ఘటనను నిరసిస్తూ మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతిరోజు న్యాయవాదులపట్ల దాడులు పెరిగిపోతున్నాయని, అటువంటి దాడులను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. న్యాయవాదులకు రక్షణగా ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో న్యాయవాదులపై దాడులు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. న్యాయవాదిపై దాడికి బాధ్యులైన వారందరిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ పంపాలని డిమాండ్ చేశారు. న్యాయవాద సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రమౌళి, సీనియర్ న్యాయవాది ఎంపీ వెంకటేశ్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన న్యాయవాద వృత్తిలో ఉన్న న్యాయవాదుల పట్ల అమానుషంగా ప్రవర్తించడం సరికాదన్నారు. భవిష్యత్తులో న్యాయవాదులపై దాడులు జరగకుండా రాసిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. కార్యక్రమంలో కోశాధికారి వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

అజరామరాలు... ముకేష్ పాటలు

ముకేష్ చంద్ మాథుర్ అంటే ఎవరు అని అడిగితే, భారత దేశంలో దాదాపు దేశ ప్రజలు తెలియదనే అంటారు. హిందీ సినీ నేపథ్య గాయకుడు ముకేష్ పేరు తెలియని వారు దాదాపు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హిందీ సినీ గాయకునిగా సుపరిచితుడైన ముకేష్ పూర్తి పేరు ముకేష్ చంద్ మాథుర్ అంటే ఔనా అనే వారే తప్ప ఔను అనే వారు బహు అరుదుగా వుంటారు. హిందే సినీ సంగీతానికి మరపురాని మధుర గీతాలను అందించిన విలక్షణ గాయకుడు ముఖేష్. అతి పిన్న వయసులోనే లోకం వదిలి వెళ్లినా, జీవిత చరమాంకం వరకు ముఖేష్ పాడుతూనే వున్నారు. భౌతికంగా దూరమైనా, ఆయన పాడిన పాటలు అజరామరాలై, సంగీత ప్రియుల నోళ్ళలో దశాబ్దాలుగా నానుతూనే ఉన్నాయి. ముకేష్ (జూలై 22, 1923 – ఆగస్టు 27, 1976) 1950 నుండి 1970 ల మధ్యకాలంలో భారతీయ హిందీ సినిమా రంగం నేపథ్య ప్రముఖ గాయకుడు. ముకేష్, కొద్ది పాటలు పాడినా, నేటికినీ మరపురాని గాయకునిగా చిరస్మరణీయుడు. ఆయన పాటలు ఎన్నిసార్లు విన్నా, విసుగు రాకుండా ప్రతి సారీ ఆయన గాత్రంలో లీనం అవుతుండ డాన్ని బట్టి ముఖేష్ ప్రత్యేకత స్పష్టం అవుతున్నది. జూలై 22, 1923న ఢిల్లీ నగరంలో జోరవర్ చాంద్ మాథుర్, చంద్రాణి దంపతులకు ఆరవ సంతానంగా జన్మించారు. తండ్రి ఇంజనీరుగా ఉద్యోగం చేసేవారు. ముఖేష్ అక్క సుందర్ ప్యారికి సంగీతం నేర్పేందుకు ఒక పండిట్ వారి ఇంటికి వచ్చేవారు. దూరంగా ఉన్న గదిలో కూర్చొని ముఖేష్ ఆ సంగీత పండితుడు తన అక్కకు సంగీతం ఎలా నేర్పిస్తున్నారో శ్రద్ధగా గమనిస్తూ తనలో తనే పాడుకుంటూ ఉండేవారు. అలా సంగీతం పట్ల ముఖేష్‌కు అభిమానం ఏర్పడింది. మెట్రిక్యులేషన్ పూర్తి కాగానే కాలేజి చదువుకు వెళ్లకుండా ప్రభుత్వ నిర్మాణ శాఖలో ఉద్యోగంలో చేశారు. వుద్యోగం చేస్తూనే తన సంగీతాభిరుచికి మెరుగులు దిద్దుకునే ప్రయత్నం చేశారు. హార్మోనియం వంటి కొన్ని వాద్య పరికరాలను ఎలా వాయించాలో శిక్షణ తీసుకున్నారు. ముకేష్ దూరపు బంధువు, సినీ నటుడు మోతిలాల్‌కు ముఖేష్ స్వరం కొత్తగా, వినూత్నంగా తోచింది. తండ్రి అనుమతితో ముఖేష్‌ను బొంబాయి తీసుకెళ్లి పండిట్ జగన్నాథ్ ప్రసాద్ వద్ద సంగీత పాఠాలు నేర్పించారు. ఆ సంగీత పండిట్ వద్దకు హిందీ సినిమా పరిశ్రమకు చెందిన వాళ్లు వచ్చిపోతూ వుండేవారు. దర్శకుడు వీరేంద్ర దేశాయ్ ముఖేష్‌ను చూసి 1941లో 'నిర్దోష్' అనే సినిమాలో హీరోగా పరిచయం చేశాడు. ముఖేష్ సరసన నళిని జయవంత్ హీరోయిన్‌గా నటించింది. ఆ సినిమాలో ముఖేష్‌ది ఒక గాయకుడి పాత్ర. నీలకంఠ తివారి పాట రాయగా, అశోక్ ఘోష్ స్వరపరచిన 'దిల్ హి బుఝా హువా హెూ తో ఫసి–యే–బహార్ క్యా' అనే పాటను ముఖేష్ తొలిసారి పాడారు. రెండవ సినిమా వి.సి. దేశాయ్ నిర్మించిన 'ఆదాబ్ అర్'లో కూడా నళిని జయవంత్ సరసనే హీరోగా ముఖేష్ నటించారు. తర్వాత రామ్ దర్యాని దర్శకత్వంలో వచ్చిన 'దుఃఖ్ సుఖ్' (1942) సినిమాలో హీరోగా సితారాదేవి సరసన నటించారు. ఖేమ్ చంద్ ప్రకాష్ సంగీత దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సితారాదేవితో కలిసి రెండు యుగళ గీతాలు పాడారు. 'అబ్ దేర్ న కర్ సాజన్ ఫూలోం సే జో మిల్నా హై, మేరీ అటరియా పే ఆజావో పరదేశి పంచీ' అనే ఈ రెండు పాటలు పాపులర్ అయ్యాయి. రాజకపూర్‌తో సాన్నిహిత్యం పెరిగిన తర్వాత 'ఆహ్' సినిమాలో క్యారేజ్ డ్రైవర్‌గా ముఖేష్ ఒక అతిథి పాత్రలో కనిపించారు. తర్వాత ముఖేష్ నేపథ్య గాయకుడిగా స్థిరపడాలని నిర్ణయించుకొని ఆ దిశగా అడుగులు వేశారు. గాయక నటుడు కె.ఎల్.సైగల్‌కు ముఖేష్ వీరాభిమాని. నేపథ్య గాయకుడుగా పరిచయమైన తొలిరోజుల్లో సైగల్ పంథాను ముఖేష్ అనుకరించే ప్రయత్నం చేసేవారు. నిజానికి సైగల్ ముఖేష్ పాడిన 'దిల్ జల్తా హై' పాటను విని ఆ కొత్త గళాన్ని హిందీ చిత్రసీమకు దొరికిన ఆణిముత్యంగా శ్లాఘించారు. దిలీప్ కుమార్ మహమ్మద్ రఫీని నేపథ్య గాయకుడుగా ఇష్టపడితే, ముఖేష్ రాజ్‌కపూర్‌కు ఆస్థాన గాయకుడయ్యారు. తోటి గాయకుల గళాలతో పోలిస్తే ముకేష్ గొంతుక ప్రత్యేకంగా వుంటుంది. ఆ ప్రత్యేకత అభిమానుల్ని ఆకట్టుకుని మైమరపించే సమ్మోహన అస్త్రంగా మారింది. నేపథ్య గాయకుడిగా శంకర్ జైకిషన్ సంగీత దర్శకత్వంలో ముఖేష్ 133 పాటలు పాడితే, కళ్యాన్ జీ ఆనంద్ జీ ఆధ్వర్యంలో 99 పాటలు పాడారు. ముఖేష్ గెలుచుకున్న నాలుగు ఫిలింఫేర్ బహుమతుల్లో మూడు సినిమాలకు శంకర్ జైకిషనే సంగీత దర్శకులు కావడం విశేషం. అవి 'సబ్ కుచ్ సీఖా హమ్ నే' (అనారి –రాజకపూర్), 'సబ్ సే బడా నాదాన్ వహీ హై' (పెహచాన్ – మనోజ్ కుమార్), 'జై బోలో బేయిమాన్ కి' (బేయిమాన్– మనోజ్ కుమార్), 'కభీ కభీ మేరె దిల్ మే ఖయాల్ ఆతా హై' (కభీ కభీ – అమితాబ్ బచన్) పాటలు. 1974లో సలీల్ చౌదరి సంగీతం సమకూర్చిన 'రజనీగంధ' సినిమాలో ముఖేష్ పాడిన 'కహి బార్ యూ హి దేఖా హై' పాటకు జాతీయ బహుమతి లభించింది. ముఖేష్ మొత్తం మీద 1300 పాటలు పాడారు. ఒక నాటి మేటి క్రికెటర్లు భగవత్ సుబ్రహ్మణ్య (బి.ఎస్) చంద్రశేఖర్ , సునీల్ మనోహర్ గవాస్కర్, సయ్యద్ కిర్మాణి, గుండప్ప విశ్వనాథ్‌లకు ముఖేష్ పాటలంటే ఎంతో ఇష్టం. డ్రెస్సింగ్ రూమ్‌లో స్ఫూర్తి పొందాలని వాళ్లు ముఖేష్ పాటలు లో గొంతుకలలో హమ్ చేసేవారు. అమెరికా పర్యటనలో వుండగా ముఖేష్‌కు గుండెనొప్పి వచ్చింది. డెట్రాయిట్ (మిచిగన్ రాష్ట్రం)లోని హెూటల్ రూమ్‌లో ముఖేష్ తన 53వ (27 ఆగస్టు 1976) ఏట అసువులు బాశారు. "ముఖేష్ భయ్యాకు వచ్చిన మంచి పాటలు నాకు రాలేదు. ఆయన యెంత అదృష్టవంతుడో" అని కిషోర్ కుమార్ ఓ సందర్భంలో అన్నాడట. ముకేష్ అంటే రాజ్ కపూర్, రాజ్ కపూర్ అంటే ముకెష్ గా సాగింది వాళ్లిద్దరి అనుబంధం. అందుకే ముకేష్ మరణంతో, రాజకపూర్... 'నా గొంతు మూగవోయింది. నా ఆరో ప్రాణం గంగలో కలిసింది' అంటూ రోదించారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073